# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,19 డిసెంబర్ 2023 1


## జగన్‌కు ఓట్లు వేసిన దళితులపైన కక్ష - ఎమ్మెల్యే నిమ్మల



పాలకొల్లు, మేజర్ న్యూస్: సీఎం జగన్ కు అగ్ర భాగం ఓట్లు వేసిన దళితుల పైనే కక్ష అని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణ పదో వార్డులో టిడిపి,, జనసేన ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సోమవారం జగన్ ప్రభుత్వంలో దళితులకు రద్దు అయిన 27 సంక్షేమ పథకాలు, ఎస్సీ సబ్ ప్లాన్ నిర్వీర్యం వంటివి గడపగడపకు తీసుకువెళ్లే కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి జనసేన ఎస్సీ సెల్ నాయకులతో కలిసి ఆయనతోపాటు జనసేన నాయకులు శిద్ది రెడ్డి అప్పారావు, బోనం చినబాబులు తదితరులు ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ నాలుగున్నర సంవత్సరాలలో దళితులకు కొత్తగా సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా గత ముప్పై నలభై సంవత్సరాలు నుండి పొందుతున్న 27 పథకాలు రద్దయ్యాయన్నారు. మరి ముఖ్యంగా దళిత ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన ఎస్సీ సబ్ ప్లాన్ ను నిర్వీర్యం చేసి ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదన్నారు. దళితులను ప్రభుత్వం ఏ విధంగా మోసం దగా చేసిందో చెప్పేందుకు దళిత పేటలు, వాడల్లోకి వెళుతుంటే దళిత బిడ్డలు ఎదురొచ్చి ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రావ్ ల స్ఫూర్తితో రాబోయే టిడిపి జనసేన ప్రజా ప్రభుత్వం దళితుల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని రామానాయుడు హామీ ఇచ్చారు.

# పేద ప్రజల సంజీవిని

# డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ

ఒక్కో కుటుంబానికి
ఏటా రూ. 25 లక్షల ఉచిత చికిత్స
6.33 లక్షల కుటుంబాలకు కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు



**ఏలూరు మేజర్‌న్యూస్:** డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద చికిత్సల వ్యయపరిమితి రూ. 25 లక్షలకు పెంచి మరింత మెరుగైన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు.తాడే పల్లిలోని సిఎం క్యాంపు కార్యాల యం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించడాన్ని, ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని ప్రారంభించే కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించా రు. ఏలూరు కలెక్టరేట్‌లోని విసి హాలు నుంచి ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్.సుబ్బారావు,డిఎంహెచ్ఓడా.షర్మిష్ట, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ ఐ. రాజీవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగాడా.వైఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం పొంద డంపై ప్రచురించిన అవగాహన కరపత్రాలను, ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను ఆవిష్కరించారు. పలువురు లబ్దిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాలకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందించడమే కాకుండా ఆరోగ్యశ్రీ కింది ఉచితంగా వైద్యం పొందడం, ఈ పథకం వల్ల కలిగే ప్రయోజనాలపై ఎఎన్ఎం, వాలంటీర్లు, సచివాలయసిబ్బంది, అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆరోగ్యశ్రీ సేవలు పొందే విధానం పై రూపొందించిన ప్రత్యేక యాప్ తో పాటు కుటుంబంలో కనీసం ఒకవ్యక్తి దిశ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. జనవరి నుంచి రెండవ విడత కార్యక్రమం ప్రారంభమౌతుందన్నారు.

జిల్లాలో 6.33 లక్షల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డును అందించడం జరుగుతుందన్నా రు.వీటిని ఆయా ప్రాంతాల్లో సంబంధిత ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆయా కుటుంబా లకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేపటి నుంచి గ్రామ స్థాయిలో ఈ కార్యక్రమం ప్రారంభమౌ తుందన్నారు

.కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వర రావు మాట్లుడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఎంతో దోహదపడుతుందన్నారు. జిల్లా జనాభాలో 90శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు.

## అధికార వైసీపీలో అలజడి,ఆందోళన!

చింతలపూడి, పోలవరం ఎమ్మెల్యేలకు అధినాయకత్వం పిలుపు
మరోసారి పోటీకి అవకాశం ఇవ్వాలని కోరిన నేతలు
ఇంకా ఎన్ని మార్పులు ఉంటాయోనని ఆందోళన

**ఏలూరు,సూర్యబ్యూరో** : రాష్ట్రంలో రాజకీయం వేడెక్కింది. కొద్ది నెలల్లోనే అసెంబ్లీ, పార్లమెంటుకు సాధారణ ఎన్నికలు జరగనుండడంతో అన్ని రాజకీయ పార్టీలు ఎత్తులు, పొత్తులు, వ్యూహ రచనలు, అభ్యర్థుల మార్పులు చేర్పులతో హడావుడిగా మారాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, గత ఎన్నికల్లో పాలకొల్లు, ఉండి మినహా మిగిలిన 13 నియోజకవర్గాల్లో వైయస్సార్సీపి అభ్యర్థులు విజయం సాధించిన విషయం విధితమే. అయితే ఈసారి ప్రభుత్వ పనితీరు పట్ల, ఎమ్మెల్యేలు పనితీరు పట్ల ప్రజల్లో కొంత అసంతృప్తి ఉందంటూ సర్వే నివేదికలు వెల్లడించడం, ఇటీవల తెలంగాణ ఎన్నికల్లో అతి తక్కువ మంది మినహా సిట్టింగ్ అభ్యర్థులకే సీట్లు ఇవ్వడంతో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందనే కారణంతో ఆంధ్ర ప్రదేశ్ లో కూడా సిట్టింగ్ అభ్యర్థులను అధికార పార్టీ మార్చబోతోందనే ఊహాగానాలు ఆరంభమయ్యాయి.అందులో భాగంగా సోమవారం చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా, పోలవరం సీనియర్ ఎమ్మెల్యే తెల్లం బాలరాజును పిలిచి తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో చర్చలు జరిపారు. మరోసారి తమకు పోటీ చేసే అవకాశం ఇవ్వాలని వారు పార్టీ ముఖ్య నాయకులను, సీఎం జగన్ ను కోరినట్టు సమాచారం. అయితే పార్టీ అధినాయకత్వం రాష్ట్రంలో రిజర్వుడు నియోజకవర్గాల్లో ముందుగా సంస్కరణలు ప్రవేశపెట్టింది. అందులో భాగంగా తొలుత చింతలపూడి ఎస్సి, పోలవరం ఎస్టి నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పునకు శ్రీకారం చుట్టిందా?అనే చర్చ ఉమ్మడి జిల్లాలో ప్రారంభమైంది. అంతే కాకుండా ఉమ్మడి జిల్లాలో శాసనసభ స్థానాల్లో మరెన్ని మార్పులు ఉంటాయో? ఎంపీ అభ్యర్థులు ఎవరు? అనే విషయమై అధికార పార్టీలో అలజడి, ఆందోళన ఆరంభమైంది.కాగాఈపరిణామాలనుప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నిశితంగా పరిశీలిస్తోంది. లోకేష్ యువ గళం ముగింపు సభ తర్వాత ఆ పార్టీలోనూ అభ్యర్థులపై దృష్టి పెట్టే అవకాశవాలు కనిపిస్తున్నాయి.

### ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు

## మరో వరం ఇచ్చిన సీఎం జగన్




**భీమవరం,మేజర్‌న్యూస్:** పేదవాడికి వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ముఖ్యమంత్రి మరో వరం అందించారని రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంనుంచిసోమవారంవీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇక నుండి డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25లక్షలవరకు ఉచితవైద్యం అందించ డాన్ని, ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించారు.

స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్,జిల్లాకలెక్టర్‌పి.ప్రశాంతి,జిల్లా సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ యు. రవి ప్రకాష్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్‌గంది‌శ్రీనివాస్‌మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రతీ కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహనరెడ్డి లక్ష్యమన్నా రు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో సుమారు 7.5 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతోందని చెప్పారు. సామాన్య, పేద కుటుంబాల్లో ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే, ఆయాకుటుంబాలు ఆర్థికంగా చితికిపోకుండాఆరోగ్యశ్రీపథకం ఆదు కుంటోందనిఅన్నారు.ఆరోగ్యశ్రీపరిమితి రూ.5 లక్షల నుంచి ఏకంగా రూ.25 లక్షలకు పెంచడం ముఖ్యమంత్రి మానవత్వానికి,ప్రజలఆరోగ్య పరి రక్షణ పట్లఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి పథకం గానీ, ఇంతటి గొప్ప ముఖ్యమంత్రి గానీ దేశంలో ఎక్కడా లేరని కొనియాడారు.జిల్లాకలెక్టర్ పిప్రశాంతి మాట్లాడు తూ జిల్లాలో 5,82,585 కుటుంబాలకు ఆరోగ్యశ్రీ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు.

ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు నుండి 25 లక్షలు వరకు ఆరోగ్యశ్రీ ప్రయోజనాన్ని పెంపుదల చేయడం జరిగిందనీ తెలిపారు. జిల్లాలో 30 ప్రైవేటు, ఒక జిల్లా, నాలుగు ఏరియా హాస్పిటల్స్, మూడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, 34 ప్రైమరీ హెల్త్ సెంటర్‌ల్లో మొత్తం 72 హాస్పిటల్స్ లో ఆరోగ్యశ్రీ హాస్పిటల్స్‌గా నమోదు అయ్యాయిఅన్నారు.జూన్,2019నుండి డిసెంబర్, 2023 వరకు 1,93,122 మందికి ఆపరేషన్లు, చికిత్సలు నిర్వహించి రూ.409.65 కోట్ల ఖర్చు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ నూతన స్మార్ట్ కార్డులపంపిణీనినేడు ప్రారంభించి నట్లు తెలిపారు. మంగళవారం నుంచీ జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ అవగాహనా కార్యక్రమం, లాంఛనంగా నియోజక వర్గానికి ఐదు గ్రామాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవు తుందన్నారు. అలాగే జనవరి 1 నుంచి జగనన్నఆరోగ్య సురక్ష ఫేజ్-2 ప్రారంభమవు తుందని ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అనంతరం జిల్లా ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు రవి ప్రకాష్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ఆరోగ్యశ్రీ లబ్దిదారుల కు నూతన కార్డులను పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీకి సంబంధించిన కరపత్రాలను ఆవిష్క రించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డా.డి. మహేశ్వరరావు, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి సూర్యనారాయణ రావు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కీర్తి,జిల్లా‌గ్రామ,వార్డు సచివాలయ అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## జయమ్మకు రూ.50వేలు 'కాపా' ఆర్థిక సాయం



**నూజివీడు,మేజర్‌న్యూస్** :తెలుగుదేశం పార్టీ పోరాట యోధురాలు సీనియర్ నాయకురాలు పోతనపల్లి మాజీ సర్పంచ్ మందలపు జయప్రద( జయమ్మ) కొడుకు కాంతారావు ఇటీవల మృతి చెందడంతో నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. సోమవారం మధ్యాహ్నం చాట్రాయి మండలం పోతనపల్లి గ్రామంలో వారి నివాసానికి వెళ్ళిన కాపా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మేము మీకుఅండగా వుంటామని జయమ్మకు ధైర్యం చెప్పారు.అనంతరం ఆయన మాట్లాడుతూ . తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ప్రత్యర్ధులకు నిలయమైన పోతనపల్లి గ్రామంలో అవిశ్రాంత పోరాటం చేసిన యోదురాలు జయమ్మ అని కొనియాడారు. చిన్న వయసులో కొడుకు కాంతారావు చనిపోవడం తీరని లోటు అన్నారు.గ్రామ అభివృద్ధికి ఆమె చేసిన సేవలుఎన్నటికీ మరువలేనివి అన్నారు.

వయోభారంతో వున్నా పార్టీకే అంకితమై ఉండటంకి మరువలేని చరిత్ర అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి రావిచెర్ల మాజీ ఎంపీటీసీ లావు ప్రసాదరావు సూరేపల్లి నాయకులు మల్లి బాబు చాట్రాయి మండల టిడిపి నాయకులు కంచర్ల హనుమంతరావు ఎలికే వెంకటేశ్వరరావు పోతనపల్లి నాయకులు కొసరాజు అబ్దుల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ జయమంగళ



**మండవల్లి,మేజర్ న్యూస్:** సుబ్రహ్మణ్యం షష్టి సందర్భంగా ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం మండవల్లి మండలం చింతపాడు గ్రామంలో వేంచేసివున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మరియు గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణేశ్వరంలో వైభవముగా షష్టి ఉత్సవం







25 వేల మందికి
అన్నదానం చేసిన చాగంటి ట్రస్ట్
పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రముఖులు హాజరు..



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్** :మండలంలోని లక్ష్మణే శ్వరంలో గల శ్రీ దుర్గా లక్ష్మణే శ్వర స్వామి ఆలయంలో షష్టి ఉత్సవంఘనంగా నిర్వహించారు.సోమవారం చాగంటి ఉమా నాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చాగంటి మురళి కృష్ణ, ఆయన సోదరుడు చాగంటి పార్థసారథిల దంపతులుప్రత్యేక పూజలు చేశారు.ఆదివారం ఆలయంలో నూతనంగా నిర్మించిన శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగాసుమారు 25వేల మందికిఅన్నదానం ఏర్పాటు చేశారు.హిందూ సాంప్రదాయాన్నిప్రతిబింబించే,భజన, అయ్యప్ప స్వామి గీతాలాపన తదితర సాంస్కృతిక కార్యక్రమాలుఅందరినీ అలరించాయి. ఆలయానికి వచ్చే అతిధులను మేళ తాళాలతో ఆహ్వానిచ్చారు. నరసాపురం తో పాటు అనేక ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరైస్వామి వారిని దర్శించుకున్నారు.మాజీ మంత్రి చే గొం డి హరి రామ జోగయ్య, మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు,మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర నాయుడు,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరాజు, నర్సాపురం నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్, జనసేన నాయకులుపి మట్ల ధర్మరాజు, రెడ్డి అప్పలనాయుడు, పీతాని బాలకృష్ణ, బందెల రవీంద్ర, జిత్తుగా నాగరాజు, కోటిపల్లి వెంకటేశ్వరావు, ఇంజెటి దానం, కొల్లటి గోపి, యడ్లపల్లి మహేష్ తదితరులు హాజరయ్యారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ కంకటాల పెద్దిరాజు, ఈవోచాగంటి సురేష్ నాయుడు, తంగేళ్ల వెంకటేశ్వరరావు తదితరులు ఏర్పాట్లు పరిశీలించారు.

# ఉపదేశీయుల సేవలు స్ఫూర్తి దాయకం

ఏలూరు ఆర్‌సిఎం పీఠాధిపతి
పొలిమేర జయరావు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆర్‌సిఎం ఏలూరు పీఠంలోని ఉపదేశీయులు సేవలు స్ఫూర్తిదాయ కమని, అనునిత్యం ఆధ్యాత్మిక అభివృద్ధిలో వారి సేవలు అభినందనీయమని ఏలూరు ఆర్‌సిఎం పీఠాధిపతి పొలిమేరజయరావు అన్నారు. సోమవారంసెయింట్ జాన్స్ విద్యా సంస్థల్లో ఏలూరు పీఠం వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పి. బాల ఆధ్వర్యంలో పీఠం పరిధిలోని ఉపదేశీయులకు దుస్తుల పంపిణీ చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఆధ్యాత్మిక అభివృద్ధికి మరింత విస్తృతంగా సేవలు అందించాలని పీఠాధిపతి ఉపదేశీయులను కోరారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ టీ.ఇమ్మానుయేల్, ఫాదర్ ఫెలిక్స్, ఫాదర్ ఐ పౌల్.ఏలూరు పీఠ ప్రొక్యు రేటర్ ఫాదర్ రాజు, తంగెళ్ళమూడి విచారణ ఫాదర్ బాబు జార్జి,అసిస్టెంట్ ఫాదర్ చైతన్య, తదితర పలువురు ఫాదర్లు,ఏలూరు, అంబేద్కర్ కోనసీమ జిల్లాల నుంచి వచ్చిన ఉపదేశియులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో ప్రభుత్వం వైఫల్యం

రోడ్లు, మౌలిక వస్తువులు లేవంటూ గగ్గోలు పెడుతున్న ప్రజలు



**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం పరిమెళ్ల గ్రామంలో జగనన్న లేఅవుట్లను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.లక్ష్మణరావు పరిశీలించారు. తదనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పేదలకు స్థలాలు ఇచ్చినా మౌలిక వసతులు కల్పించక పోవడంతో ప్రభుత్వం విఫలమైందని, లబ్ధిదారులకు కేటాయించిన, స్థలాల మధ్యలో రోడ్లు లేకపోవడంతో, లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం చేపట్టడానికి, ఇసుక,సిమెంటు, కాంక్రీట్, ఐరన్ స్థలాల వద్దకు తీసుకెళ్లడానికి మార్గం లేకపోవడంతో, ఇల్లు ఎలా నిర్మించుకుం టారని, రోడ్లపై నీరు కాలువల వలె ఉన్నాయని, మేము ఇంటికి రావాలంటే బండి మెయిన్ రోడ్డు మీద పెట్టి రావాలని, బోడబల్ల సావిత్రి, భీమవరపు వెంకటాద్రి, ఆయనకు విన్నవించుకొనగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై మండల స్థాయి అధికార యంత్రాంగం త్వరపడి తక్షణ చర్యలు చేపట్టకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని ఆయన అన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ చేసిన చైర్ పర్సన్



**నర్సాపురం, మేజర్‌న్యూస్** :మున్సిపల్టీ పరిధిలోని 14వ సచివాలయ 28,29 వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ యువతకు ఆట సామాగ్రి పంపిణీ చేశారు. సోమవారం 29వార్డు లో కౌన్సిలర్ సిర్ర కాంతమ్మ 28వార్డు కోఆప్షన్ సభ్యులు వై కే ఎస్ 23వ వార్డు కౌన్సిలర్ కావలి రామసీత వైయస్సార్ పి నాయకులు చెతుల మీదుగా ఈ కి ట్లు పంపిణీ చేశారు. వాలీబాల్ బాస్కెట్బాల్, క్రికెట్ కిట్టులను యువతకు అవార్డులలో అందజేశారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర యువతకు మంచి కార్యక్రమాన్ని చెడు వ్యసనాలు లోను కాకుండా మంచి ఆరోగ్యము మానసిక ఉల్లాసము ఆలోచన శక్తి కలుగుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయసిబంది ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్..



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రంలోకి అక్రమంగా మద్యం తరలిస్తూన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసామని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ప్రసాద్ కుమార్ తెలిపారు. సోమవారం జీలుగుమిల్లి అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించగా ఓ వ్యక్తి నుండి 12 బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు అతనిపై కేసు నమోదు చేసి జంగారెడ్డిగూడెం ఎస్ఈబి స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

అలాగే నామవరం, పోతునురు గ్రామములలో ఇద్దరు వ్యక్తి లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 15 లీటర్ల నాటు సారాయి ఒక బైక్ ను స్వాధీనం చేసుకుని వారిపై చింతలపూడి ఎస్.ఇ.బి ఇన్స్పెక్టర్ కు అప్పగించినట్లు తెలిపారు.

## ఛాంబర్స్ మాజీ అధ్యక్షులు సూర్యనారాయణ మృతికి ఎమ్మెల్యే సంతాపం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మాజీ అధ్యక్షులు, పాలకొల్లు ఫైనాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రేపూరి సూర్యనారాయణ మృతిచెందారు. వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా.నిమ్మల రామానాయుడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన పనిచేసిన సంఘాలకు ఎంతో సేవ చేశారని మంచి వ్యక్తిగా పేరు పొందాలని అన్నారు.

# ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలి

**: జడ్పీటిసి భవాని**

భీమడోలు,మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పనులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసి మండలం అభివృద్ధి పథం వైపు పయనించేందుకు సహకరించాలని ఉపాధి హామీ పథకం మేట్లను భీమడోలు జడ్పీటిసి తుమ్మగుంట భవాని రంగా కోరారు. భీమడోలు మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఉపాధి హామీ పథకం మేట్లకు. నిర్వహిస్తున్న శిక్షణాకార్యక్రమాలను జడ్పీటిసి సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం మండల స్థాయిలో దశలవారీగా మూడు రోజులు పడుకున్న సాగుతుందని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపాధి హామీ పథకం ఏలూరు సెక్టార్ సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ జి సుధాకర్ మాట్లాడుతూ, వివిధ శాఖలు ఉపాధి హామీ పథకం సహాయంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు మేట్లు సహకరించాలని కోరారు. ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే రక్షణ కోసం ఏర్పాటుచేసిన ఇ- శ్రమ్ కార్యక్రమాన్ని ఉపాధిహామీ కూలీలు అందరికీ అమలు చేస్తున్నామన్నారు. దీనివల్ల పని సమయంలో ఉపాధి హామీ కూలీలు గాయపడిన, లేదా చనిపోయిన రక్షణ ఉంటుందన్నారు. ఇదేవిధంగా వీరందరినీ ప్రధానమంత్రి బీమా సురక్ష పథకంలో నమోదు చేసేందుకు సహకరిస్తున్నామని తెలిపారు ఇప్పటికే మండల పరిధిలో 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టవలసిన పనులను గ్రామసభల ద్వారా గుర్తించామని ,వీటికి చేపట్టేందుకు అంచనాలను వేసే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న పనుల్లో గడ్డి పెంపకం, నూతనంగా నిర్వహిస్తున్న ఇళ్ళ ఆవరణలో భూగర్భ జలాల పెరిగేందుకు కోసం ఇంకుడు గుంట్ల నిర్మాణం, రైతులను ఆదుకునే క్రమంలో బోరు సదుపాయం వల్ల వ్యవసాయ క్షేత్రంలో నీటి నిల్వలు పెరిగేందుకు ఉపరితల ట్యాంకులు నిర్మాణాలకు తగు ప్రోత్సాహకాలు అందజేస్తున్నామన్నారు . ఇటీవల కురిసిన వానల కారణంగా తడిచిన



ధాన్యాన్ని రక్షించే క్రమంలో ఉపాధి హామీ కూలీలు తమ సేవలను అందించారని తెలిపారు .ప్రస్తుతం శిక్షణ పొందిన మేట్లు పనుల నిర్వహణలో అవగాహన పెంచుకొని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైల్వే శాఖకు సైతం వారి విజ్ఞప్తి మేరకు వారికి ఇబ్బందిగా ఉన్న మురికికాలువలలో పూడిక తీసే కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. భీమడోలు ఎ.పి.ఓ. కె.పద్మ మాట్లాడుతూ ,మండల పరిధిలో ఇంతవరకు 3000 జాబ్ కార్డులు అందజేశామన్నారు మారిన నిబంధనంగా మరిన్ని ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు మండల పరిధిలో గత సంవత్సరం 11.5 కోట్ల పనులు చేపట్టామని నాలుగు లక్షల 25 వేల మందికి కూలీలు చెల్లించామని తెలిపారు.ప్రస్తుత సంవత్సరం తయారుచేసిన అవసరం మేరకు13.7 వరకు కోట్ల పనులు చేసేందుకు ప్రతిపాదన గ్రామ సభల ద్వారా శబ్దం చేసామన్నారు. దీనివల్ల 4.75 లక్షల మందికి ఉపాధి కలుగుతుంద కాంచన వేశామన్నారు ప్రస్తుతం వస్తున్న శిష్యుల్లో మెట్లకు విధులు బాధ్యతలు తెలియజేయడం కొలతలు వేసే విధానం ఉపాధి హామీ యాప్ డౌన్లోడ్ ఒంటి కార్యక్రమాలను పట్ల అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ప్రారంభించి మాట్లాడుతున్న . కార్యక్రమంలో పాల్గొన్న ఏపీవోలు మల్లేశ్వరరావు పి కిషోర్తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు..

**పోలవరం డిఎస్పి జి.రత్నరాజు వెల్లడి..**



జీలుగుమిల్లి,మేజర్న్యూస్: జీలుగుమిల్లి నుండి లక్ష్మీపురం వరకు జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు పోలవరం డిఎస్పి జిరత్నరాజు వెల్లడించారు. సోమవారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ను తొలిసారిగా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గంజాయి మద్యం తరలింపు కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించామని రవాణా శాఖ అధికారులతో మాట్లాడి త్వరలో వేలం నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గంజాయి తరలిస్తున్న వారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని అన్నారు.

అలాగే రమణక్కపేట సమీపంలోరోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని నియంత్రణ కు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ల కదలికలపైవివరాలు తెలుసుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు, ఎస్ఐ వి.చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ మహాసభ ఆహ్వానపత్రి ఆవిష్కరించిన డిఎస్పి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(ఏపీడబ్ల్యూజేఎఫ్) జీలుగుమిల్లి మండల మహాసభ ఆహ్వానపత్రికను సోమవారం పోలవరం డి.ఎస్.పి జి.రత్నరాజు ఆవిష్కరించారు.పోలవరం డి.ఎస్.పి గా బాధ్యతలు తీసుకున్న ఆయన సోమవారం జీలుగుమిల్లి సర్కిల్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ మండల సభ్యులు ఆయనను కలిశారు. అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 27 తేదీన జీలుగుమిల్లిలో నిర్వహించనున్న మహాసభలకు ఆయనను ఆహ్వానించారు. కార్యక్రమానికి తప్పక హాజరు అవుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి సిఐ బి.వెంకటేశ్వరావు ఎస్.ఐ వి.చంద్రశేఖర్, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నేలటూరి అప్పారావు,జిల్లా కమిటీ సభ్యులు బొంతు రామారావు,ఆహ్వాన కమిటీ సభ్యులు చిట్టిబొమ్మ శ్రీనివాసరావు,బొంతు రామకృష్ణ, కొప్పుల చిన సాయి,మర్రి జాన్ మోజెష్, చాపల లక్ష్మణ్,నక్కా శ్రీనివాస్,కడిమి సాయి కుమార్,కూరాకుల సత్యనారాయణ,కొప్పుల రాము,బట్టు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన సమయంలోగా ఓటర్ల



**ఏలూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, సాధారణ ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్రంలో సాధారణ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న దృష్ట్యా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలనీ, అదేవిధంగా సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని అంశాలలో సమయాత్తంగా ఉండాలన్నారు. ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులకు అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని, తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి కారణాలను దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులకు అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుని, దోష రహిత ఓటర్ల తుది జాబితా రూపొందిస్తామన్నారు. జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ సీఈఓ కె. ఎస్. ఎస్. సుబ్బారావు, ఆర్డీఓ ఎన్ .ఎస్.కె. ఖాజావలి , ప్రభృతులు పాల్గొన్నారు.

## రామ్మోహన్ నాయుడు స్ఫూర్తితో అన్నదానం



**నర్సాపురం, మేజర్ న్యూస్ :**కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు స్ఫూర్తితో వారి మిత్రుడు బండారు విశ్వ మోహన్ కుమార్ భాగ్య లక్ష్మి దంపతుల కుమార్తె నిత్య శ్రీ గౌరీ జన్మదినం సందర్భంగా స్థానిక బస్ స్టాండ్ దగ్గర ఉన్న చిట్టి తల్లి అమ్మవారి గుడి వద్ద అన్నదానం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగామోహన్ మాట్లాడుతూ కొవ్వలి రామ్మోహన్ నాయుడు నర్సాపురం నియోజకవర్గంలో ఆపదలో ఉన్న వారి కోసం ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆయన స్ఫూర్తితో ఈ అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సంకు భాస్కర్ నాయుడు భోగిరెడ్డీ ముత్యం మల్లాడి మూర్తి నందా రామకృష్ణ నంద్యాల బాబు గునిసెట్టీ రామకృష్ణపాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి



**భీమడోలు,మేజర్ న్యూస్ :**మండలంలోని పొలసానిపల్లిలో నాగేంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య షష్టి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కమిటీ ఆహ్వానం మీద కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రహీమా బేగం హసేన దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.నిర్వాహకులు కోట శ్రీనివాసరావు ,దుర్గారావు ,నాగరాజు లను ప్రత్యేకంగా అభినందించారు.

### శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సృష్టిలో ' గుడాల' ప్రత్యేక అభిషేకం



**పాలకొల్లు ,మేజర్న్యూస్:** పట్టణంలో శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర షష్టి సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు దర్శించుకుని ప్రత్యేక అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు గుణ్ణం నాగబాబు , మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ , తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్తును ఆదా చేయాలి



**భీమడోలు,మేజర్న్యూస్ :** విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ఆదా పాటించాలని ట్రాన్స్కో భీమడోలు ఎ.ఓ. రామస్వామి కోరారు. ట్రాన్స్కో భీమడోలు మండల పరిధిలో ఎడిఇ. గోపాలకృష్ణ. ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యుత్ ఆదాకు సహకరించాలని కోరుతూ బుర్రకథ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాన్స్కో ఎ.ఇ. రామస్వామి ఆధ్వర్యంలో బుర్రకథ బృందం గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించింది. ఈ నేపథ్యంలో గ్రామస్తులకు పొదుపు చర్యల గురించి వివరిస్తూ విద్యుత్ సిబ్బంది కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రాన్స్కో భీమడోలు సబ్ డివిజన్ పరిధిలోని భీమడోలు ,యం.నాగులపల్లి ,ద్వారకాతిరుమల విద్యుత్ ఉపకేంద్రాలకు చెందిన జె.ఇ లు సిద్ధికి ,సత్యనారాయణ తోపాటు ఎల్ఐలు అప్పన్న ,నాగేశ్వరరావు ,బాలు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో ఆరోగ్యశ్రీ వెలుగులు

**మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలి**

**ఏలూరు, మేజర్ న్యూస్ :**పేద మధ్యతరగతి కుటుంబాల వారు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం అందించాలని లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పరిమితి 25 లక్షలు రూపాయల వరకు వర్తింప చేయడం ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు విరా జిల్లుతున్నాయని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు.ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితంగా వైద్యం పొందడం ఎలా మెగా అవగాహన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాప్రతినిధులకు,అధికారులకు, సిబ్బందికి,అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం తాడేపల్లి నుండి ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ.పేద ప్రజలందరికీ ఈరోజు ఒక పండగ దినం అన్నారు.దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఆనాడు ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం కులం, మతం,పార్టీలు,బేధాలు లేకుండా కేవలం పేద,మధ్య తరగతి వారికి ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టి పేదల పాలిటి దేవుడయ్యాన్నారు. సంవత్సరానికి 10 లక్షల రూపాయలు ఉండే ఆరోగ్యశ్రీ వైద్యం ఖర్చును 25 లక్షల రూపాయలు వర్తింపు చేస్తూ



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రోజున ప్రారంభించారన్నారు.ఇది పేదల జీవితాలకు ఒక భరోసా అన్నారు. అయితే ఈ ఆరోగ్య శ్రీ వైద్యం ఖర్చును ఎలా ఉపయోగించుకోవాలో అందరికీ తెలియడం కోసం ఈ రోజున మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను అందరూ గుర్తుపెట్టుకుని మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని గెలిపించుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ ఎంహెచ్ఓ మాలతి,పలువురు కార్పొరేటర్లు,కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ యంత్రాలపై సంపూర్ణ అవగాహన

**జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**భీమవరం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు ఓటింగ్ యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవాలి అనే విషయమై అవగాహన కల్పించేందుకు స్థానిక కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన డెమ్మి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్ర ప్రదర్శనను సోమవారంజిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు సక్రమంగా



వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరికి ఈవీఎంల మీద సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దీనిలో భాగంగానే కలెక్టరేట్ కు స్పందన, వివిధ పనుల నిమిత్తం వచ్చేవారికి అవగాహన కొరకు డమ్మీ ఓటింగ్ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు, ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 ఏళ్ళ వయస్సు ని%శీ%డిన వారితో పాటు 17 ఏళ్ల వయస్సు కలిగిన వారు కూడా ప్రోగ్రెసివ్ ఓటరుల్లుగా నమోదు కావచ్చునన్నారు. జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ ఒకటవ తేదీ ప్రాతిపదికగా 18 ఏళ్ళు నిండగానే వారు ఓటరుగా నమోదు కాబడతరన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎన్నికల సెక్షన్ తహసిల్దార్ వై.దుర్గా కిషోర్ ఓటు వేసే విధానాన్ని స్వయంగా డెమో ద్వారా సందర్శకులకు వివరించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వి.వి ప్యాట్ లు ఉంటాయన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు, ఓటు వేసే విధానం తెలుసుకుని ఈవీఎంలపై నమ్మకాన్ని పెంపొందించుకోవాలన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి వై.కె.వి అప్పారావు, ఎన్నికల సెక్షన్ తహసిల్దార్ వై.దుర్గా కిషోర్, డిప్యూటీ తహసిల్దార్ ఎం.సన్యాసిరావు, సందర్శకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉంగుటూరు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా అనుపోజు వీర వెంకట బ్రహ్మం**

**ఉంగుటూరు, మేజర్ న్యూస్:** ఉంగుటూరు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులుసోమవారంకమ్యూనిటీభవనంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి ,విశ్వబ్రాహ్మణుల యొక్క సమస్యల పరిష్కారం కొరకు పోరాడేందుకు కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీని ఎన్నుకోవడంలో సభ్యులంతా మునుపటి కమిటీ సభ్యులనే కమిటీగా ఉండేలా ప్రోత్సహిస్తూ వారినే కమిటీ సభ్యులుగా బలపరచడం జరిగింది.కమిటీ సభ్యులలో అధ్యక్షులుగా అనుపోజు వీర వెంకట బ్రహ్మం,ఉపాధ్యక్షులు గా యర్రోజు సబ్బయ్యాచార్యులు,గౌరవ అధ్యక్షులు గా కవులూరి అప్పారావు,ప్రధాన కార్యదర్శి గా నెల్లూరి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, కోశాధికారి గా పుల్లూరి సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆరిపాక వెంకటేశ్వర రావు,సహాయ కార్యదర్శి గా బాణాల శ్రీనివాసాచార్యులు,డైరెక్టర్ గా గురజాపు సురేష్,కార్యనిర్వహణధికారిగా శ్యాం ప్రసాద్,మిగిలిన సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ విధంగా ఎన్నుకోబడిన కార్యవర్గం వివరాలు జిల్లా కమిటీకి తెలియపరచడం జరిగిందని అధ్యక్షులు వీర వెంకట బ్రహ్మం తెలిపారు.త్వరలోనే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకోబడ్డ ఉంగుటూరు మండల కమిటీ సభ్యులంతా ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అనుపోజు వీర వెంకట బ్రహ్మం మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో కమిటీని,అధ్యక్షులు గా ఆయనను ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ ఈ సందర్భంగా తన తరపున, కమిటీ తరపున ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపారు.తమకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వహిస్తామని, మండలంలోని సంఘం సభ్యులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తప్పకుండా నెరవేరుస్తామని, సమస్యలు ఏవైనా ఎదురైనప్పుడు సంభందిత అధికారులు,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం దిశగా అడుగులు వేయడంతో ముందుంటామని హామీ ఇచ్చారు. సంఘీయులకు ప్రభుత్వం తరపున అందాల్సిన పథకాల అమలులో ముందుండి పోరాడి,నెరవేర్చే విధంగా కృషి చేస్తామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాల్సిన అంశాలు ఏవైనా ఉంటే తనకు అత్యంత సన్నిహితులైన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం దిశగా అడుగులు వేయడంలో ముందుంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా మరొక్కసారి కార్యవర్గ కమిటీ సభ్యులకు, సంఘ సభ్యులకు, మండలంలోని విశ్వబ్రాహ్మణ సోదర, సోదరీ మణులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తపేటలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం



**ఏలూరు, మేజర్ న్యూస్ :** శ్రీ సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా స్థానిక 40 వ డివిజన్ కొత్తపేట రామాలయం వద్ద వేంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి రామాలయం కమిటీ ఆధ్వర్యంలో మొదటి కళ్యాణం జరిగింది. మర్రపు జగదీశ్వరరావు-నాగలక్ష్మి దంపతులు కన్య దాతలుగా వ్యవహరించారు.ఆచార్యులు శ్రీ ద్వారకా ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్రమాలు జరిగాయి.

### షష్టి మహోత్సవాన్ని పురస్కరించుకొని సుడిగాలి పర్యటన

**- జనసేన సమన్వయకర్త బివి రావు**





**కైకలూరు, మేజర్ న్యూస్:** సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన సమానమేకర్త సిప బివిరావు సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా కైకలూరు మండలం ఆచవరం గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మహోత్సవానికి ఆలయ ధర్మకర్త మీగడ సత్యనారాయణ మరియు కమిటీ ఆహ్వానం మేరకు జనసేన- తెలుగుదేశం సమన్వయకర్త బి వి రావు స్వామివారికి ప్రత్యేక పూజలు పాల్గొని, తీర్థ ప్రసాదులు స్వీకరించారు. అనంతరం కైకలూరు మండలం తామరకొల్లు గ్రామ పంచాయతీలు రేపల్లె గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో జరుగుతున్న షష్టి మహోత్సవాల్లో పాల్గొని స్వామి వారికి హారతులు పట్టి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు..అలాగే కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామంలో షష్టి మహోత్సవంలో పాల్గొని, భక్తులతో కలిసి స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నుండి కైకలూరు మండలం వేమవరప్పాడు గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న బీవీ రావు.. తాతనానంతరం ముదినేపల్లి మండలం సింగరాయపాలెం సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని, కార్యకర్తలతో కలిసి స్వామివారిని దర్శించుకున్న బీవీ రావు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులు నాగ బోయిన విజయ్ కుమార్, జనసేన నాయకులు బండాడ రాఘవ, దుత్త సుబ్బరాజు, కర్రేటి రామకృష్ణ, మీగడ సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.